అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల వెల్లువ

- ప్రజావాణిలో 149 ఫిర్యాదులు స్వీకరణ
- త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం


కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 12: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 149 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి తెలిపారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలించి పరిష్కరించాలని లా ఆఫీసర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పద్మజ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 291లో కోట్ల విలువైన భూమి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, ఆ భూమిని కాపాడాలని నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తుతెలియని వ్యక్తులు అక్రమించి, ఎలాంటి ఇంటి నిర్మాణాలు, అనుమతులు లేకుండా తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి జీఓ నంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేపట్టి రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, ప్రభుత్వ భవనాలు నిర్మించుటకు కేటాయించాలని కోరారు. గత నెల 27న కౌన్సిల్ సమావేశంలో రద్దు చేయాలని కౌన్సిల్ తీర్మానం చేసినట్లు తెలిపారు. సర్వే నంబర్ 291ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ రాజేందర్‌కుమార్‌కు, లా ఆఫీసర్ చంద్రావతి ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసింది.

- **మల్కాజిగిరి:** మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ కార్యాలయల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డ్రైనేజీ, నీరు, టౌన్ ప్లానింగ్, టాక్స్, ఇంజినీరింగ్, యూసీడీ, పారిశుధ్యం, కుక్కల బెడదలపై ఫిర్యాదులు వచ్చాయని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ నరసింహారెడ్డి, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, ఆశీష్, రంజిత్‌నాయర్, తేజ, సురేశ్, లక్ష్మణ్, రవి, ఆంథోని, తదితరులు పాల్గొన్నారు.
- **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ స్థలాలను ప్రభుత్వం క్రమబద్ధీకరించి పేదలకు న్యాయం చేయాలంటూ సోమవారం ప్రజావాణిలో కాలనీ వాసులు. వీకర్ సెక్షన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి పి.శశిధరన్ నాయకులు జంగయ్య యాదవ్,కౌన్సిలర్ కె.మల్లేష్,సత్తిరెడ్డి, రాధాకృష్ణ తదితరులు అక్కడ అధికారులకు వినతి పత్రం అందజేశారు.
- **ఉప్పల్:** ఉప్పల్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్, చిలుకానగర్ డివిజన్లలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. చిలుకానగర్ డివిజన్‌లోని బ్యాంక్‌కాలనీ ప్రధాన రోడ్డులో కమర్షియల్ నిర్మాణాలు, షెడ్లు నిర్మాణాలు, హబ్సిగూడ స్ట్రీట్ నెం 8లోని బృందావన్‌కాలనీలో ఇరుకురోడ్డులో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు.

వైభవంగా మల్లన్న స్వామి కల్యాణోత్సవం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 12: యాప్రాల్‌లో సోమవారం మల్లన్న స్వామి కల్యాణోత్సవం భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం అగ్నిగుండాలు, ఉక్కుగొలుసు తెంపుట అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుపాల్గొన్నారు.

రాంపల్లిలో..

మేడ్చల్ కలెక్టరేట్,ఫిబ్రవరి 12: నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం కేతకీభ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం దాతల సహకారంతో నిర్వాహకులు అన్నదానం చేశారు.

కీసరలో రుద్రాభిషేకం

కీసర, ఫిబ్రవరి 12: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి గర్భాలయంలో సోమవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివభక్తులు కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేందర్ తెలిపారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

ఘట్‌కేసర్ మండలంలోని కొర్రెముల్,ఏదులాబాద్ గ్రామాల్లో కబడ్డీ క్రీడల ముగింపు కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

– ఘట్‌కేసర్,ఫిబ్రవరి12

రేపు గాయత్రి అష్టాదశ వార్షిక మహోత్సవం

శామీర్‌పేట, ఫిబ్రవరి 12 : గాయత్రీ అమ్మవారి అష్టాదశ(18) వ వార్షిక మహోత్సవం ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు ఎస్‌వీఎల్‌ఎన్ మూర్తి సోమవారం తెలిపారు. 14న ఉదయం 7 గంటలకు నిత్యార్చనలు, 10:30 గంటలకు గాయత్రీ హోమం, సహస్రనామార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పూజల్లో పాల్గొనే భక్తులు సర్వసేవకు రూ.516 చెల్లించి పూజల్లో పాల్గొనాలని కోరారు.

డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఘట్‌కేసర్,ఫిబ్రవరి12 : పోచారం మున్సిపాలిటీ 1,3,4 వార్డుల్లో మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.40లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు రాజశేఖర్, మహేశ్, మున్సిపాలిటీ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మేడ్చల్, ఫిబ్రవరి 2 : రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలైన సంఘటన మేడ్చల్ పట్టణంలో జరిగింది. మేడ్చల్ పట్టణంలోని సూర్యనగర్‌కు చెందిన వంగలి నాగరాజు సోమవారం మేడ్చల్ బస్టాప్ వద్ద రోడ్డు దాటుతుండగా తూప్రాన్ నుంచి మేడ్చల్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతడికి బలమైన గాయాలు కావడంతో అన్ని గాంధీ దవాఖానకు తరలించారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ నర్సింహారెడ్డి తెలిపారు.

నృత్య ప్రదర్శననిస్తున్న త్రిశిత రెడ్డి

మైసమ్మగూడ విద్యార్థికి నాట్య పురస్కారం

మేడ్చల్, ఫిబ్రవరి 12 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ విద్యార్థికి జాతీయ స్థాయి నాట్య పురస్కారం లభించింది. మైసమ్మగూడ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి మనువరాలు అయిన త్రిశిత రెడ్డి న్యాయశాస్త్రాన్ని అభ్యసిస్తూనే నాట్యంపై ఉన్న మక్కువతో నృత్యోదయ కూచిపూడి నాట్య సంస్థలో కూచిపూడి నృత్యాన్ని అభ్యసించి, కళను సొంతం చేసుకున్నారు. తారా ఆర్ట్స్ అకాడమీ శిల్పాకళా వేదికలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలో పాల్గొని, అద్భుతంగా నాట్యం చేసినందుకు నాట్య విరించి, పురస్కారాన్ని అందజేశారు. త్రిశిత రెడ్డికి పురస్కారం లభించిన సందర్భంగా కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లోకనాథం, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

కబ్జాలు చేస్తే చర్యలు తప్పవు

చర్లపల్లి, ఫిబ్రవరి 12: ప్రభుత్వ స్థలాలు, పార్కులను కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి హెచ్చరించారు. చర్లపల్లి డివిజన్, మధురానగర్‌లోని పార్కులో నిర్మించిన అక్రమ కట్టడాన్ని సోమవారం సంబంధిత అధికారులు కూల్చివేయించా.ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠకు పూజలు

అల్వాల్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజసంభం పునఃప్రతిష్ఠ చేయడానికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్, ఈఓ వీరేశం, రామచంద్రరావు, సురేందర్‌రెడ్డి, శివ రామ కృష్ణ, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

– మల్కాజిగిరి, ఫిబ్రవరి 12

వెంకయ్యనాయుడికి శుభాకాంక్షలు

భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, వెంకయ్యనాయుడిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– మేడ్చల్, ఫిబ్రవరి12 (నమస్తే తెలంగాణ)

కీసర ఆర్డీవోగా రమాదేవి

కీసర, ఫిబ్రవరి 12: కీసర ఆర్డీవోగా రమాదేవిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేశారు. కీసర ఆర్డీవోగా పనిచేసిన రాజేశ్‌కుమార్ ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ఎండోమెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ రమాదేవిని అక్కడి నుంచి ప్రభుత్వం కీసర ఆర్డీవోగా బదిలీ చేశారు.

మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

ఉప్పల్, ఫిబ్రవరి 12: ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం హబ్సిగూడలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు, కాలనీవాసులు హాజరై శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దరఖాస్తు పత్రాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, ఫిబ్రవరి 12: గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రజా పాలనలో దరఖాస్తు అనుసంధాన ప్రక్రియను సోమవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కోసం నమోదు చేసుకునే వారు ఈనెల 15వ తేదీ వరకు వార్డు కార్యాలయంలో కావాల్సిన పత్రాలను అందజేసి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారి రాజుగౌడ్, సీఓ వెంకటేశ్‌గౌడ్, పీఆర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా దమ్మాయిగూడ మున్సిపాలిటీ

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 12: అభివృద్ధికి చిరునామా దమ్మాయిగూడ మున్సిపాలిటీ అని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 4, 5, 6, 9వ వార్డుల్లో వార్డుకు రూ.20 లక్షల చొప్పున రూ.80 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులకు సోమవారం చైర్‌పర్సన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య,డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్లు ఎం.వెంకటేశ్, సురేఖ, వి.వెంకటేశ్, సరిత, నాయకులు శ్రీకాంత్ గౌడ్, భాస్కర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, రాజు ముదిరాజ్,పాండు,నరేశ్ గౌడ్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

విలేకరి పేరుతో డబ్బులు డిమాండ్.. కేసు నమోదు

పోలీసుల అదుపులో సుందర్‌రాజ్

మేడ్చల్, ఫిబ్రవరి 12 : విలేకరి పేరుతో రైతులను డబ్బులు డిమాండ్ చేసిన ఓ వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ నర్సింహారెడ్డి కథనం ప్రకారం. ..మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ,పాంబండ తండాకు చెందిన కేతావత్ ప్రసాద్, అతని సోదరుడు వినోద్ తమ చేనులో పండిన బియ్యాన్ని ఊరూరా తిరిగి అమ్ముకునేందుకు వాహనంలో తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లి, తిరిగి మధ్యాహ్న సమయంలో మెదక్‌కు వెళ్లేందుకు మేడ్చల్ మీదుగా తూప్రాన్ వైపు వచ్చాడు. మార్గ మధ్యలో డబిల్‌పూర్ కమాన్ వద్దకు రాగానే గుర్తు తెలియని వ్యక్తి ఆటోను ఆపాడు. నేను విలేకరిని, ఆటోలో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నందున రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేదంటే పోలీసులకు చెప్తానని బెదిరించాడు. అతడి పేరు ఆంథోని సుందర్ రాజ్ అని తెలుసుకున్న ప్రసాద్, వినోద్‌లు మేడ్చల్ పోలీస్‌లను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. సుందర్‌రాజ్‌ను అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నారు. అతడి వద్ద వివిధ రకాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంబంధించిన గుర్తింపు కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

అదృశ్యాలు..

జమున(ఫైల్)

మేడ్చల్, ఫిబ్రవరి 12 : ఓ మహిళ అదృశ్యమైంది. మేడ్చల్ పట్టణంలోని ఉమానగర్‌లో మనో వికాస కేంద్రంలో శిక్షణ పొందుతున్న సి కింద్రాబాద్‌లోని గాంధీనగర్‌కు చెందిన జమున సోమవారం ఉదయం చెప్పకుండా కేంద్రం నుంచి వెళ్లిపోయింది. కేంద్ర బాధ్యులు వికాస కేంద్రం పరిసర ప్రాంతాల్లో వెతికా రు. తెలిసిన వారి వద్ద వాకబు చేసి నా ఫలితం లేకుండా పోయింది. ఈ మేరకు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో వికాస కేంద్ర ఇన్‌చార్జి సిస్టర్ మరియా ఫిర్యాదు చేశారు.

మేడ్చల్ పట్టణంలో..

నందిని(ఫైల్)

మేడ్చల్, ఫిబ్రవరి 12 : యువతి అదృశ్యమైన సంఘటనలో మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. సీఐ నర్సింహారెడ్డి కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణంలోని బాలాజీనగర్‌లో నివాసం ఉంటున్న గోషిక సవిత, నాగరాజు దంపతుల కూతురు నందిని ఆదివారం టైలర్ షాపుకు వెళ్లి వస్తానని, చెప్పి ఇంట్లో నుంచి బయల్దేరింది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆమె కోసం వెతికారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు సీఐ నర్సింహా రెడ్డి తెలిపారు.

చెంగిచర్లలో..

విజయ్ చక్రవర్తి (ఫైల్)

పీర్జాదిగూడ ఫిబ్రవరి 12: వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... చెంగిచర్ల శ్రీలక్ష్మీ నరసింహ హిల్స్ కాలనీలో నివాసం ఉంటున్న ముద్దుల విజయ్ చక్రవర్తి(39) స్థానికంగా ఉన్న బొల్లిగూడలో కూరగాయల షాపు నిర్వహిస్తున్నాడు. గత డిసెంబర్ నెల 27న షాపు నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలి తం లేకపోవడంతో సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నల్లగొండ సభను విజయవంతం చేయండి


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 12: కృష్ణాబేసిన్ ప్రాజెక్టులను కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ (కేఆర్ ఎంబీ) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ మంగళవారం నల్లగొండలో జరిగే బహిరంగ సభకు భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈమేరకు నల్లగొండ సభకు తరలిరావాలని కోరుతూ పోస్టర్లను సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో బీఎల్ఆర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

సభకు తరలిరండి..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12: నల్గొండలో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల గురించి కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలు ప్రజలకు తీవ్రనష్టం కలిగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలకు వాస్తవాలను తెలపడానికి నల్గొండలో ఈనెల 13న బహిరంగ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. కృష్ణ బేసి న్ ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభు త్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు అందరు కలిసి పోరాడుదామని అన్నారు. బహిరంగ సభను ప్రజలు స్వచ్ఛందంగా తరలిరానున్నారని ఆయన కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12: నల్గొండలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా మునుగోడు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో మునుగోడు ఇన్‌చార్జి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరైనారు. మచ్చ బొల్లారంలో చలో నల్గొండ సభ పోస్టర్‌ను మాజీ కౌన్సిలర్ డోలి రమేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, మల్కాజిగిరి నాయకులు వంశీ ముదిరాజ్, సూర్యప్రకాష్, కిరణ్, రమేశ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీధర్

మౌలిక వసతులు కల్పిస్తాం..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంఈఎస్ కాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు వస్తున్నాయని, అధికారులతో సర్వే చేయించి నూతన డ్రైనేజీని ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, అవసరమైన కాలనీలలో కొత్తగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, రాజేష్‌కన్న గౌడ్, మల్లేశ్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, రాజేందర్, హనుమంతు, పులిరాజు, ప్రశాంత్, అరుణ్, సందీప్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, ఫిబ్రవరి 12: మేడ్చల్ పట్టణంలోని 11కేవీ కంట్రీక్లబ్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించనున్న విద్యుత్ సరఫరాను మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాయి బాబానగర్, ఎయిర్‌ఫోర్స్ కాలనీ, స్టేషన్ రోడ్డు, వీకర్‌సెక్షన్ కాలనీ, ఏకలవ్యనగర్, కటికబస్తీ, హరిజన వాడ, సరస్వతీనగర్, ఎల్లమ్మ తోట, మెట్రోలాండ్ మార్క్, శివాలయం, గిర్మాపూర్ రోడ్, ఎంపీడీవో కార్యాలయం, ఎల్‌బీనగర్ ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

లక్ష్మాపూర్ పరిధిలో..

శామీర్‌పేట: 33-11కేవీ లక్ష్మాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ లక్ష్మాపూర్ వ్యవసాయ ఫీడర్‌లో లక్ష్మాపూర్ గ్రామం, వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరాను మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిలిపి వేస్తున్నట్లు అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

కార్పొరేటర్ పర్యటన

ఉప్పల్, ఫిబ్రవరి 12 : చిలుకానగర్‌లోని కుమ్మరికుంటకాలనీలో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ సోమవారం పర్యటించారు. ఈసందర్భంగా కాలనీవాసులతో కలిసి, పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదనీటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు కిట్లు పంపిణీ

జిల్లా అథ్లెటిక్స్ జట్టు సభ్యులకు కిట్లు పంపిణీచేస్తున్న స్టాండ్లీ జోన్స్

శామీర్‌పేట, ఫిబ్రవరి 12: క్రీడాకారులుగా ఎదగటానికి గ్రామీణ స్థాయి క్రీడలు ఎంతో దోహదపడుతాయని తెలంగాణ అసోసియేషన్ ప్రెసిడెంట్ డీఈ స్టాండ్లీ జోన్స్ అన్నారు. మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో జాతీయ, అంతర్ జిల్లాల 19వ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌కు వెళ్తున్న మేడ్చల్ జిల్లా జట్టు సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి ఎంపికైన 13 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి ఉత్తమ ప్రతిభతో ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో మెగా ఈవెంట్స్ అంతర్ జల్లాల 19వ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో మేడ్చల్ జిల్లా తరపున జట్టు సభ్యులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ రాజేశ్‌కుమార్, కోచ్ శ్వేత, మేనేజర్ అశోక్‌కుమార్, దయాల్, శేఖర్, వరలక్ష్మి, సురేందర్, గోపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత హఠాన్మరణం

రాములు యాదవ్(ఫైల్)

మేడ్చల్, ఫిబ్రవరి 12 : మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత గాదం రాలు యాదవ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమ సమ యం నుంచి బీఆర్ఎస్‌లో ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. రాములు యాదవ్ మృతితో పూడూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి పలువురు బీఆర్ఎస్ నేతలు సంతాపం తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, **Mrs. Poonam Dubey W/o. Mr.Sanjay Kumar Dubey,** this notice is hereby given to the general public that my client is the owner of the property being All that the Plot No. 3/Part, admeasu